# అభివృద్ధిని ఓర్వలేకనే బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం



కొత్తగూడ మే 18 తొవ్వ:మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ మండల నాయకులు పొంతన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.అధికారులను బ్లాక్ మెయిల్ చేసి లోన్ల పేరిట కమిషన్లు తీసుకున్నారని హరోపించారు.కాంగ్రెస్ వాళ్ళు పోస్తే నాసిరకం రోడ్లని చెడు ప్రచారం చేస్తున్నారు.క్వాలిటీ కంట్రోల్ ఉన్నదనే విషయం కూడా మర్చిపోయిన బిఆర్ఎస్ నాయకులు కావాలని కాంగ్రెటస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు.అనంతరం కొత్తగూడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ ఈ మండలం అభివృద్ధి చేయాలనే సంకల్పం తో మంత్రి సీతక్క రోడ్లు, బిర్జ్జిలు ఇవ్వడం జరిగిందని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఎక్కడి రోడ్లు అక్కడే ఉన్నాయి.10 ఏళ్ళ పాలన లోఎలాంటి అభివృద్ధి చేయలేదు.అధికారులను బెదిరించి డబ్బులు దండుకున్న ఘనత బీఆర్ఎస్ దే...బీసీ కార్పొరేషన్ దళిత బంధు లోన్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నది మీరు కదా...అని అన్నారు.సిఎంఆర్ చెక్కు పైన పూర్తి విచారణ చేపడతాం అని తెలిపారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకొని గ్రామ మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో చల్ల నారాయణ రెడ్డి,రూప్ సింగ్,లావణ్య వెంకన్న,ఈర్ప రాజేశ్వర్,బిట్ల శ్రీను, వెంకన్న సొలం, వల్లెపు రంజిత్,బోడ ఈర్య,యాదగిరి కిరణ్,నామోజు కృష్ణ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నూతన గ్రామా కమిటీ ఏర్పాటు ...

తొవ్వ మంచాల,మే 18:



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిశీలకులు ఆకుల శంకరయ్య సమక్షంలో మంచాల మండల పార్టీ అధ్యక్షులు యార మహేందర్ ముదిరాజ్ అధ్యక్షతన పగడాల ఆనంద్ యాదవు ఆధ్వర్యంలో మంచాల మండలంలోని చెన్నారెడ్డి కూడా గ్రామంలో మండల విస్తృత సాయి సమావేశం నిర్వహించి చెన్నారెడ్డి కూడా నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి మరియు రాష్ట్ర నాయకులు ఒంగాల కృష్ణ హాజరైనారు నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు చీమల వేణు ఉపాధ్యక్షులు కాంట్రోతు హరియా ప్రధాన కార్యదర్శిగా రమావత్ జవహర్లాల్ నాయక్ కార్యనిర్వహణ కార్యదర్శి లూనావత్ రవి శ్రీశైలం యాదవ్ ఉప్పుల రాములు కార్యదర్శులు మాచర్ల కోటియ కోశాధికారి దేవా సోతు రాములు కమిటీ సభ్యులుగా జనులగడ్డ పాండు గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.

# ముగిసిన సోషల్ టీచర్ల మొదటి విడత శిక్షణ కార్యక్రమం

## మండల విద్యా శాఖ అధికారి జగదీశ్వర్ రిసోర్స్ పర్సన్లను సన్మానించినఉపాధ్యాయులు



తొవ్వ ,మంచాల మే 17:

రంగారెడ్డి జిల్లాలోని 9 మండలాల 150 మందికి పైగా సాంఘిక శాస్త్ర టీచర్లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ లోని ప్రైవేట్ పాఠశాలలో స్థానిక మండల విద్య అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులలో ప్రభుత్వ పాఠశాలల, మోడల్ పాఠశాలల కేజీబీవీ టీచర్లు పాల్గొని విషయ బోధనలో మెలకువలు తరగతి గదిలో పాటించాల్సిన బోధనా పద్ధతులు మరియు వ్యూహాల గురించి శిక్షణ పొందడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంను ప్రభుత్వ అధికారులు రాష్ట్ర విద్య శాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య టీచర్ ఎమ్మెల్సీ ఏవిఎం రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు, జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు , తపస్ రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశీ రావు పూజరి రమేశ లు హాజరై సాంఘిక శాస్త్ర టీచర్ ల సమస్యలు తెలుసుకుని అవసరమైన సలహాలు సూచనలు అందించారు . శనివారం నాడు శిక్షణ కార్యక్రమం సోషల్ టీచర్లు పూజరి రమేశ, విజయ్ కుమార్ సోషల్ టీచర్లు తమకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించిన మండల విద్య అధికారి జగదీశ్వర్ ఆర్ పి లుజివి సార్, ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కిరణ్ కుమార్, యుగంధర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాజి రెడ్డి, యాదగిరి, రాజేందర్, శ్రీనివాస్, గాలయ్య, కొండల్ రెడ్డి, రాములయ్య, జంగయ్య, శోభారాణి, చిట్టెమ్మ, అంబికా, గంగా, కృష్ణవేణి, రాము, రాజు తదితర సోషల్ టీచర్లు పాల్గొన్నారు.

